బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్ ్ల అధ్యక్షుడిగా రఘురాంరెడ్డి

అధ్యక్షుడు రఘురాంరెడ్డితో కమిటీ సభ్యులు

చిక్కడపల్లి, మార్చి 30 : బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ అధ్యక్షుడిగా కె.రఘురాంరెడ్డి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా వి.తిరుపతి రెడ్డి, రంజిత్ రెడ్డి, కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా టీవీ రమేశ్ ఎన్నికయ్యారు.

బీఆర్ఎస్‌తోనే ..అభివృద్ధి సాధ్యం

బీఆర్ఎస్ నాయకులతో సమావేశమైన సీనియర్ నాయకుడు శ్రీధర్‌సాగర్

కార్వాన్, మార్చి30 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ సీనియర్ నాయకుడు కోడూరు శ్రీధర్‌సాగర్ అన్నారు. కొందరు బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని 7 డివిజన్ల అధ్యక్షులతో కలిసి పార్టీ విధానాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ సాగర్ మాట్లాడుతూ.. పార్టీ అండదండలతో పేరుప్రతిష్టలు సంపాదించి అధికారంలో లేకపోవడంతో పార్టీని వీడడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులను బీఆర్ఎస్ అధిష్టానం మరవదని ధీమా వ్యక్తం చేశారు. కార్వాన్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం చేపట్టాల్సిన విధివిధానాలు వివరించారు. సీనియర్ నాయకులు పరందాములు, పట్లూరి రఘు, చంద్రకాంత్, ఆదిత్య యాదవ్, మక్సూద్, సి. బాబు, సి. చంద్రశేఖర్, కె. శేఖర్, మధు యాదవ్ పాల్గొన్నారు.

ముగిసిన.. పది పరీక్షలు...

కవాడిగూడ, మార్చి 30 : ముషీరాబాద్ విద్యామండలి పరిధిలో ఈ నెల 19 నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ముషీరాబాద్ విద్యా మండలి పరిధిలో 4878 మంది విద్యార్థులు పది పరీక్షలు రాశారు. పరీక్షలకు చివరి రోజు కావడంతో పరీక్షా హాల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు తోటి స్నేహితులను కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి తెలిపారు.

ఒకే రోజు రూ.8 కోట్ల పన్ను వసూలు

అబిడ్స్, మార్చి 30 : ఆస్తి పన్ను బకాయిల చెల్లింపునకు ఒక రోజు గడువు మిగిలి ఉండగా 14వ సర్కిల్ అధికారులు శనివారం ఒకే రోజు రూ.8కోట్ల ఆస్తి పన్ను వసూలు చేశారు. డీసీ విద్యాధర్, ఏఎంసీ ఎం.ఎస్. శైలజ సిబ్బంది సహకారంతో కార్యాలయం పరిధిలో అత్యధికంగా ఉన్న ప్రభుత్వ శాఖల భవనాల ్ల పన్ను బకాయిలను వసూలు చేసేందుకు గాను ఆయా శాఖల అధికారులతో సంప్రదింపులు చేసి సఫలీకృతులయ్యారు. శనివారం ఆర్వీసీకి చెందిన బకాయిని రూ.78 లక్షల చెక్కును శాఖ డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ తిరుపతమ్మ సర్కిల్ కార్యాలయానికి వచ్చి డీసీ విద్యాధర్, ఏఎంసీ ఎంఎస్ శైలజకు అందజేశారు.

ఏప్రిల్ 1 నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మె విరమణ

సుల్తాన్‌బజార్, మార్చి 30 : తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ జీతాల బడ్జెట్‌ను రిలీజ్ చేయడంపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నర సింహ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఈ మేరకు ఏప్రిల్ 1 నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఇన్‌సర్వీస్ సందేహాలపై గందరగోళాన్ని తొలగించాలి..

డీఎస్సీ కార్యాలయంలో అదనపు డైరెక్టర్ లింగయ్యకు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు జంగయ్య, రవి

కవాడిగూడ, మార్చి 30: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల సందేహాలకు వివరణ ఇచ్చి ఉపాధ్యాయుల్లో నెలకొన్న గందరగోళాన్ని తొలగించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కే జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. టెట్ విషయమై ఉపాధ్యాయులకు క్లారిటీ ఇవ్వాలని .. శనివారం యూఎస్‌పీఎస్‌సీ, జాక్టో, పీఆర్టీయూటీఎస్, ఆర్ యూపీటీఎస్ సంఘాల నాయకులతో కలిసి డీఎస్సీ కార్యాలయంలో అదనపు డైరెక్టర్ లింగయ్యకు వినతిపత్రం అందజేసి చర్చించినట్లు వారు దోమలగూడలో విలేకరులకు తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకుడు పి. నాగిరెడ్డి, డీటీఎఫ్ టి. లింగారెడ్డి, జి. సదానంద్ గౌడ్, ఇప్తేకార్ అహ్మద్(ఎస్టీయూ), కే కమలాకర్ రావు(పీఆర్టీయూటీఎస్), జి. జగదీశ్, లింగం, అజ్మతుల్లా(ఆర్‌యూపీటీఎస్) పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ రిథేశ్ జాగిర్దార్

సుల్తాన్‌బజార్, మార్చి 30 : పేదలకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఉచిత కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్, ట్రస్టీ రిథేశ్ జాగిర్దార్ అన్నారు. శనివారం దూద్ బౌలి, మహరాజ్ గంజ్ ప్రాంతాల్లో సేవాభారతి ఆధ్వర్యంలో శ్రీసరస్వతి శిశు విద్యామందిరంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని వారు సేవాభారతి చార్మినార్ అధ్యక్షుడు సచిన్ దామోదర్ సోనిజీతో కలిసి ప్రారంభించారు. కేంద్రంలో టాలీ, జీఎస్టీ, జావా, పఠాన్, ఎక్సెల్ వంటి కోర్సులపై శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ముఖేశ్ చౌహాన్, ఆర్‌కే జైన్, మయూర్ అగర్వాల్, వినయ్‌భూషణ్, విశాల్‌ఖన్నా, అవధ్ నాథ్‌రాయ్, రాజేంద్ర విజయవర్గి, నితిన్‌చవాన్, హరినాథ్, పియూష్ మిశ్రా, సురేశ్, పుదేంద్ర బన్నాయ్, రామారావు, శక్తి సాయి నాథ్, దత్తా తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ మఠ్‌లో మహాహారతి

జియాగూడలోని హనుమాన్ మఠ్‌లో పంచముఖి హనుమాన్ సేవాదళ్ ఆధ్వర్యంలో మహాహారతి సందర్భంగా బజరంగ్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఆర్ లక్ష్మణ్‌రావు పూజలు చేశారు. లక్ష్మణ్‌రావును నిర్వాహకులు మహేందర్ గుల్లపల్లి సన్మానించారు. కార్యక్రమంలో సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య శుక్లా, రామేశ్వర్ మిశ్రా, పవన్ గౌర్, సర్దార్ గుర్మిత్ సింగ్, రాహుల్, విజయ్‌కుమార్, జశ్వంత్, జీవీకే వెంకట్, పవన్ ఇండోరియా, పురుషోత్తం, పూజారి శంకర్, దీపక్, నరేశ్ పాల్గొన్నారు. – అబిడ్స్, మార్చి 30

అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్, ఆర్చీ చరిత్రతో రూపొందించిన గోడపత్రికను శనివారం బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్‌తో కలిసి ఆవిష్కరించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్, పృథ్వీగౌడ్, నిఖిల్, కృష్ణమూర్తి, మధు, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు. – ముషీరాబాద్, మార్చి 30

ఉచిత వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ రాకేష్

కవాడిగూడ, మార్చి 30 : శనివారం సిద్దిఖ్‌నగర్‌లోని సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎస్ఆర్‌డీ) రెయిన్‌బో హోం, ఆస్టర్ ప్రైమ్ దవాఖానల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంత, కంటి,బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి బి. రాకేష్, రెయిన్‌బో సీనియర్ మేనేజర్ శ్రీలత, కో-ఆర్డినేటర్ క్రాంతి కిరణ్, ఎస్ఆర్‌డీ సంస్థ ప్రతినిధులు కిశోర్ ఇందిరా భారతి, శివరాణి పాల్గొన్నారు.

ఖురాన్‌పై ఒట్టు..కొట్లాడుకోం

మెహిదీపట్నం మార్చి 30 : రంజాన్ మాసంలో రౌడీషీటర్లు వైరాన్ని వీడి స్నేహంగా మెలుగుతామని ఖురాన్‌పై ఒట్టు వేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. నగరంలో పేరుమోసిన రౌడీషీటర్లు జంగ్లీ యూసుఫ్, మహ్మద్ ఖైసర్ ముందుండటం అందరినీ ఆశ్చర్య చకితులను చేస్తుంది. ఇటీవల మంగళ్‌హాట్, హుబీబ్‌నగర్, ఆసిఫ్‌నగర్ పీఎస్‌లకు చెందిన రౌడీషీటర్లు మహ్మద్ ఖైసర్, ఆబేద్ లాలా, డి.ఎస్.పి. షరీఫ్ మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. గురువారం తెల్లవారుజామున నాంపల్లి యూసుఫియన్ దర్గా సమీపంలో కాంప్రమైజ్ అయ్యారు.

నీటి సమస్యలు పరిష్కరించండి

ప్రశాంత్‌నగర్‌లో నీటి సమస్యలు పరిష్కరించడానికి జలమండలి అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అధికారులను ఆదేశించారు. శనివారం ప్రశాంత్‌నగర్‌కు చెందిన మహిళలు ఎమ్మెల్యేను కలిసి 15 రోజులుగా నీటి సరఫరా సక్రమంగా లేదని విన్నవించారు. సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జలమండలి జీఎం మహేందర్ నాయక్‌కు ఫోన్ చేసి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

– మెహిదీపట్నం, మార్చి 30

అభివృద్ధి పనులు చేపడుతాం

నాంపల్లి, మల్లేపల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతామని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మల్లేపల్లి ఎంఐఎం నాయకుడు జాఫర్ ఖాన్ శనివారం ఎంపీని కలిసి రంజాన్ మాసంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎంపీ అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 30

ఇఫ్తార్‌తో ఆధ్యాత్మికత..

ఫోటో నేం30ఎంపి5ఃపవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు తో ఆధ్యాత్మికత పెరుగుతుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆసిఫ్‌నగర్‌లో జరిగిన విందులో ఎమ్మెల్యే ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఎండీ.మూసాతో కలిసి పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 30

పదవీ విరమణ..

విజయవంతంగా పదవీ విరమణ పొందడం విశేషమని, న్యాయసేవాధికార సంస్థలో సూపరింటెండెంట్‌గా సేవలందించిన గొర్టి శారదను 1వ అదనపు సెషన్స్ జడ్జి రమాకాంత్ ప్రశంసించారు. శనివారం నాంపల్లి కోర్టులోని సమావేశ మందిరంలో పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, మాజీ కార్యదర్శి రాధికా జైస్వాల్, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్‌రావు సమక్షంలో శారద దంపతులను సన్మానించారు. నాంపల్లి కోర్టుల ఉద్యోగ సంఘం తరపున శ్రీధర్ సన్మానించారు. డిఫెన్స్ లీగల్ ఎయిడ్ సభ్యురాలు డా.లక్ష్మి యాంకరింగ్ ద్వారా కార్యక్రమం ముగిసింది. కార్యక్రమానికి చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ న్యాయవాది ఫసియొద్దీన్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ న్యాయవాదులు డి.అనంతరఘు, నరేశ్, సిబ్బంది పాల్గొన్నారు. – నాంపల్లి కోర్టులు, మార్చి 30

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో.. ఫ్లాగ్‌మార్చ్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం సెంట్రల్ జోన్ డీసీపీ అక్షన్ష్ యాదవ్ ఆధ్వర్యంలో బేగంబజార్ పీఎస్ పరిధిలో సీఐఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గాంధీ భవన్, పటేల్ నగర్, ఓం నగర్, దారుసలాం చౌరస్తా, హిందీ నగర్, అలస్కా జంక్షన్, తోపఖాన, పీల్‌ఖాన, బేగంబజార్, ఎస్ఏ బజార్, మాస్క్, మోజాం జాహి మార్కెట్ మీదుగా బేగంబజార్ పీఎస్ వద్ద ముగిసింది. మార్చ్‌లో అదనపు డీసీపీ ఆనంద్, అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, డీఐ ఏడుకొండలు, ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, మార్చి 30

సామ్ము రికవరీ.. పోలీసులకు అభినందనలు

ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును అభినందిస్తున్న డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి తదితరులు

మెహిదీపట్నం, మార్చి 30 : దొంగతనమైన మొత్తం సొమ్మును 24 గంటల్లో స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించిన ఆసిఫ్‌నగర్ పోలీసులను దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ అష్వాక్ అహ్మద్ పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే.. ముర్దానగర్‌లో ఉండే సాజిదా బేగం ఇంట్లో గురువారం దొంగతనం జరిగి 8 తులాల బంగారు ఆభరణాలు పోయాయి. దీనిపై ఫిర్యాదు అందుకున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్సై సయ్యద్ సాదత్ మియా, క్లైం కానిస్టేబుల్ సి.శివకుమార్, రైటర్ సంతోష్‌కుమార్ మిస్టరీని చేధించి దొంగలను పట్టుకున్నారు. 8 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. దీంతో శనివారం సాయంత్రం డీసీపీ తన కార్యాలయానికి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్సై సయ్యద్ సాదత్ మియా, శివకుమార్, సంతోష్‌కుమార్‌ను పిలిచి ప్రత్యేకంగా అభినందించారు.

యువతి అదృశ్యం

మెహిదీపట్నం, మార్చి 30 : యువతి అదృశ్యమైన ఘటన శనివారం మాసాబ్ ట్యాంక్ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. కామారెడ్డి జిల్లా తాండూరుకు చెందిన సంధ్రె స్వాతికి.. మహారాష్ట్రకు చెందిన సంతోష్‌తో మార్చి 5న నిశ్చితార్థం అయింది. చింతల్‌బస్తీలో ఉంటున్న సోదరుడు సాయినాథ్ వద్దకు స్వాతి వచ్చి ఉంటున్నది. శుక్రవారం అర్ధరాత్రి సాయినాథ్ సమీపంలోని హోటల్‌కు టీ కి వెళ్లాడు. వచ్చేసరికి స్వాతి కనిపించలేదు. దీంతో సాయినాథ్ శనివారం పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. తనప్రియుడు దత్తుతో వెళ్లి ఉండవచ్చని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

గంజాయి విక్రేత అరెస్ట్

● 1.25 కేజీలు స్వాధీనం

అబిడ్స్, మార్చి 30 : గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం.. బలరాంగల్లికి చెందిన విక్రంసింగ్ 30వ తేదీ ఉదయం బలరాంగల్లి దుర్గా హజారి ఫంక్షన్‌హాల్ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి అతడి నుంచి 1.25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి విక్రంసింగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్..

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మంగళ్‌హాట్ పోలీసులు అరెస్ట్ చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం.. బలరాంగల్లికి చెందిన బబన్‌సింగ్ తన నివాసంలో మద్యం విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పురస్కారాలు ప్రదానం

పురస్కార గ్రహీతలతో గణేశ్, ప్రదీప్‌కుమార్

ముషీరాబాద్, మార్చి 30 : భక్తి సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రం తులసీభవన్ స్వర్ణోత్సవాలు శనివారం జరిగాయి. నృత్య విభాగం విద్యార్థులు నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆచార్య చింతా గణేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్తమ ప్రతిభకన బర్చిన వారికి పురస్కారాలు అందచేశారు. ఆచార్య ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిటీ కాలేజ్ అధ్యాపకురాలు హెచ్.కె. వందన, వెంకటాచారి, జంగయ్య గౌడ్, భవాని, అశోక్, స్వరాజ్, ధారేశ్వరి, సంధ్య, భాగ్యవతి, భవానీ, మాధవి, ప్రభాకరాచారి పాల్గొన్నారు.

కుటుంబసభ్యులతో గొడవ పడి..

అబిడ్స్, మార్చి 30 : కుటుంబ సభ్యులతో గొడవపడిన ఓ మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఘటన మంగళ్‌హాట్ పీఎస్ పరిధిలోని తక్కెర్‌వాడిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ మహేశ్ కథనం ప్రకారం.. తక్కెర్‌వాడికి చెందిన బి.తనూజ బాయి కుటుంబ సభ్యులతో 29న మధ్యాహ్నం గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లింది.. తర్వాత తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించారు. తెలువకపోవడంతో మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

పుస్తకావిష్కరణ సభ

రవీంద్రభారతి, మార్చి 30 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ సాహిత్య పరిషత్ భాగ్యనగర్ శాఖ ఆధ్వర్యంలో డా.సరోజన బండ రచించిన ' వాచకాలు మన వారసత్వ సంపద ' పుస్తకావిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా పూర్వ ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, సునీతభ గవత్ (ఐఎఫ్ఎస్), ఈ.విజయలక్ష్మి , డా. వెల్దండ శ్రీధర్, రచయిత్రి అపర్ణ కడాల విచ్చేశారు. పుస్తకాన్ని ఆవిష్కరించి.. రచయిత్రి సరోజన కృషిని అభినందిచి, తెలుగు భాషపై మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసులు రెడ్డి, ఆచార్య రామవరపు గణేశ్వరరావు , బండ శివప్రసాద్ ,సంగీతరెడ్డి పాల్గొన్నారు.

రన్ ఫర్ జీసస్ ర్యాలీ..

గుడ్ ఫ్రైడే, ఈస్టర్ నేపథ్యంలో క్రిష్టియన్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో ఫెడరేషన్ తెలుగు చర్చెస్, ఇండిపెండెంట్ చర్చెస్ సహకారంతో రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. శనివారం సికింద్రాబాద్ సెయింట్ మేరీ బసిలికా చర్చి వద్ద ప్రారంభమై అబిడ్స్ సెయింట్ జార్జ్ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రోమన్ క్యాథలిక్ చర్చి కార్డినల్ బిషప్ పూల ఆంథోని హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మెథడిస్ట్ బిషప్ ఎంఏ డానియల్, థెరిస్సా పాల్, పాల్ దేవప్రియం, ఉషాపాల్, రెవరెంట్ మోహన్‌బాబు, బిషప్ విల్సన్, దీపక్ జాన్, పాస్టర్లు పాల్గొన్నారు.

– సుల్తాన్‌బజార్,మార్చి 30

BEFORE THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No. 888 of 2024

Between:
1. Kakunoori Ravi, S/o. Kakunoori Sathaiah, Aged about 38 Years,Occ: Private Employee, R/o. 2-3-692/1/D/52, Durga Nagar, Ali Care, Amberpet, Hyderabad-500013.
2. Master K. Ashvath Raj, S/o. Ravi Kakunoori, Aged 7 Years, Occ: Student, R/o. 2-3-692/1/D/52, Durga Nagar, Ali Care, Amberpet, Hyderabad-500013
...Petitioners/Plaintiffs

And
1. The Mandal Revenue Officer, Amberpet, Hyderabad, Telangana.
2. The all Concerned
.... Respondent/Defendant No.2

To
The all Concerned

The above Original Suit has been filed by Kakunoori Ravi and another for Declaration of Legal Heirs against the defendants and the said suit is stands posted 23-04-2024. You i.e., Defendant No.2 are therefore hereby directed to appear before the Hon'ble Court on **23-04-2024 at 10.30 a.m.** either in person or through Your Counsel/Advocate, failing which the matter will be decided by the Hon'ble Court in Your absence as per law.

//BY THE ORDER OF THE HON'BLE COURT//
Sd/- K.RAJASHEKAR, Advocate
6-3-249/2/307, Flat No.307
Gayatri Apartments, Road No.1,
Banjara Hills, Hyderabad-500034
krsadvocates@gmail.com,
Mob.No. +91 9949761469

IN THE COURT OF THE HON`BLE IX-ADDL.DISTRICT JUDGE R.R.DIST. At : L.B.NAGAR
A.S.No. 86 OF 2023

Between:
Syed Meraj ...Appellant
And
Mohiuddin Subhani ...Respondent

To
Mohiuddin Subhani,
S/o. Abdul Azeem Subhani, Aged about 40 Years, Occ: NRI, R/o. Flat No.206, H.No. 10-5-22/A, Narsimha Krupa Apartments, Masabtank to Police Officers Mess, Hyderabad-500028. Presently Residing at: R/o. Flat No. 302, H.No.10-5-15, Fernhills Apartment, Ahmed Nagar Road, Masabtank, Hyderabad-500028. ...Respondent

Please take this notice that the above named Appellant has filed Appeal Suit in respect of Specific Performance of the Suit Property against you and the same is posted for your appearance on15-04-2024 at 10:30 am before the aforementioned court. If you failed to appear, the Court will proceed to determine the matter on merits.

// By the order of the Hon'ble Court //
Sd/- MOHD.ZAHEER AHMED, B.Sc., LL.M, Advocate.
Off: 10-5-28/302, Madina Gulshan Apts, Ahmed Nagar Road, Masabtank, Hyderabad-500028.
Mobile No. 9177774633

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR
O.S.No. 772 OF 2023

Between:
Sri Kondakala Laxmikanth. ... Plaintiff.
A N D
Sri.Kondakala Naveenkanth. & others
... Defendants

To,
Smt Kondakala Naga Jyothi, D/o Late K. Agmaiah, Aged about 46 years, Occupation: Household, R/o. H.No.9-1-34/62, Babu Nagar, Langerhouse, Hyderabad, T.S-500008.

Take notice that above named Plaintiff filed the above suit against you and others for Partition and Separate Possession in respect of the land admeasuring Ac.1-31 Gts, in Sy.Nos.391 Situated at Puppalguda Village, Gandipet Mandal (earlier Rajendranagar Mandal), Ranga Reddy District. The above suit is stand posted to 26.04.2024 for your appearance. Therefore, you are directed to appear in person or through advocate on 26.04.2024 at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s.M.Mahesh, G.Priyanka & Rajnandani, Advocates
Office at Plot No.332-B. Phase-III, Road No.82, Jubileehills, Hyderabad. Cell: 9391019754
COUNSEL FOR THE PLAINTIFFS.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR
IA.No. 771OF 2023
IN
O.S.No. 772 OF 2023

Between:
Sri Kondakala Laxmikanth
... Petitioner/Plaintiff.
A N D
Sri.Kondakala Naveenkanth..& others
... Respondents/Defendants

To,
Smt Kondakala Naga Jyothi, D/o Late K. Agmaiah, Aged about 46 years, Occupation : Household, R/o. H.No.9-1-34/62, Babu Nagar, Langerhouse, Hyderabad, T.S-500008.

Take notice that above named Petitioner/Plaintiff filed the above IA No. 771 of 2023 in OS No. 772 of 2023 U/o. XXXIX Rule 1 and 2 R/w Sec. 151 of CPC to restrain you and other Respondents from Alienating or creating the third party interest in respect of the land admeasuring Ac.1-31 Gts, in Sy.Nos.391 Situated at Puppalguda Village, GandipetMandal (earlier RajendranagarMandal), Ranga Reddy District. The above IA No 771 of 2023 is stand posted to 26.04.2024 for your appearance. Therefore,you are directed to appear in person or through advocate on 26.04.2024at 10:30 AM, before this Hon'ble Court. Failing which, the matter will be heard and decided in your absence by setting you ex-parte.

// BY ORDER OF THE HON'BLE COURT //
M/s. M. Mahesh, G.Priyanka& Rajnandani, Advocates
Office at Plot No.332-B.Phase-III, Road No.82, Jubileehills, Hyderabad. Cell: 9391019754
COUNSEL FOR THE PLAINTIFFS.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT :: AT L.B.NAGAR
IA.No. 770 OF 2023
IN
O.S.No. 772 OF 2023

Between:
Sri KondakalaLaxmikanth
... Petitioner/Plaintiff.
A N D
Sri.KondakalaNaveenkanth..& others
... Respondents/Defendants

To,
Smt Kondakala Naga Jyothi, D/o Late K. Agmaiah, Aged about 46 years, Occupation : Household, R/o. H.No.9-1-34/62, Babu Nagar, Langerhouse, Hyderabad, T.S-500008.

Take notice that above named Petitioner/Plaintiff filed the above IA No. 770 of 2023 in OS No. 772 of 2023 U/o. XXXIX Rule 1 and 2 R/w Sec. 151 of CPC to restrain you and other Respondents from changing the nature of the Petition Schedule Property in respect of the land admeasuring Ac.1-31 Gts, in Sy.Nos.391 Situated at Puppalguda Village, G